క్లుప్తంగా

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి టౌన్: ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం మూడో విడత దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఐటీఐ కళాశాలల కన్వీనర్ లక్ష్మణస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు ఫోన్ నం. 9492182944 సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా



నాగర్‌కర్నూల్ క్రైం: మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడిన ఘటనలో గుంతకోడూరు గ్రామానికి చెందిన బంగారయ్య మృతిచెందాడు. దీంతో శనివారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రి ఎదుట ప్రధన రహదారిపై గుంతకోడూరు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌ఐ మహేందర్ ఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

నోటు పుస్తకాల పంపిణీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సింగోటం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. రూ.ఎనిమిది వేలు వెచ్చించి విద్యార్థులకు అందజేశామని సంస్థ సభ్యుడు శశిధర్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్రాబాద్: మండలంలోని జంగంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు అందజేశారు. మొత్తం 30 మంది విద్యార్థులక అందజేసినట్లు మండల అధ్యక్షుడు కొయ్యల వెంకటేష్ తెలిపారు.

కంప్యూటర్ల వితరణ



ఉప్పునుంతల: మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాలకు అమ్రాబాద్ మండలానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు, పీయూ ప్రొఫెసర్ మోటమారి మధు రూ.30 వేలు విలువ చేసే రెండు కంప్యూటర్లను వితరణ చేశారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో వారు హెచ్‌ఎం లక్ష్మీనారాయణకు కంప్యూటర్లను అందజేశారు. పే బ్యాక్ టుది సొసైటీలో భాగంగా కంప్యూటర్లను అందజేస్తున్నట్లు దాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్, బాలమణి, భారతి, పీహెచ్‌డీ స్కాలర్ మహదేవ్, లక్ష్మణ్, శ్రీను, మల్లేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యం

తెలకపల్లి: గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ చెన్న జమ్ములు అన్నారు. శనివారం మండలంలోని గౌరారంలో 1వ వార్డులో అండర్ డ్రైయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షల నిధులతో పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కువలేశ్వర్ రెడ్డి, రాజేందర్‌గౌడ్, ఆంజనేయులు, బాలపీరు, చెన్నయ్య, పరశురాములు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన



చారకొండ: మండలంలోని అయా గ్రామాల్లో పంచాయతీ అధికారులు, సిబ్బందితో గృహలక్ష్మి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. అర్హులను గుర్తిస్తూ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. మండలంలోని చంద్రాయన్ పల్లిలో ఎంపీఓ వెంకటేష్, జూపల్లిలో ఏపీఎం లక్ష్మయ్య దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

బిజినేపల్లి: గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్,, ప్రభుత్వ భవనాల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీఓ కృష్ణయ్య సూచించారు. శనివారం మండలంలోని గంగారం, మహదేవునిపేట, వసురాంతండా గ్రామాలను ఆయన సందర్శించారు. గృహలక్ష్మి పథకం దరఖాస్తుల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల హాజరు, పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు పట్టికను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటుతోనే సుపరిపాలన

కల్వకుర్తి టౌన్: సుపరిపాలన ఓటుతోనే సాధ్యమని కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను అన్నారు. శనివారం పట్టణంలో 'నేను ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకుంటాను' అనే నినాదంతో 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటుహక్కును తప్పనిసరగి వినియోగించుకుంటానని యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేసేముందు ఆలోచించి వేయాలని కోరారు. అర్హులందరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మండలంలోని పంజుగుల వరకు నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. విజేతలకు ఆర్డీఓ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ ఆశ్రిత్ కుమార్, పలువురు కౌన్సిలర్లు, విద్యార్థులు, యువకులు, యువజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



కల్వకుర్తిలో జెండా ఊపి 5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీఓ శ్రీను, అధికారులు

ఓటు వజ్రాయుధం

అచ్చంపేట రూరల్: ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటును ప్రతి ఒక్కరూ సక్రమ మార్గంలో వినియోగించుకోవాలని ఆర్డీఓ గోపిరాం అన్నారు. శనివారం పట్టణంలో ఓటుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అంబేడ్కర్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని ప్రతి ఒక్కరూ ఓటహక్కు వినియోగించుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, వాకర్స్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవుదాం

వంగూరు: గ్రామాల అభివృద్ధితో పార్టీలకతీతంగా భాగస్వాములవ్వాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. శనివారం శనివారం ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగు, తాగునీరు, విద్యుత్ సరఫరా చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానమైన దృష్టి సారించారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సంధ్యానర్సింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు హమీద్, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎంఈఓ శంకర్ నాయక్, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ చెక్కులు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉప్పునుంతల: మండలంలోని గువ్వలోనిపల్లిలో అంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ఇప్పటికే రూ. 20 లక్షలు మంజూరు చేశామని మరో రూ.10 లక్షలు ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘు, సత్యనారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

లింగాల: కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ కోరారు. శనివారం మండల కేంద్రంలో పట్టణానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ సభ్యులకు ప్రచారం తీరుపై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండలంలోని ప్రతి గ్రామంలో బూత్ స్థాయి అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులతో కలిసి గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలువాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరిస్తూనే బీఆర్‌ఎస్ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తెలపాలన్నారు. సమావేశంలో ఎంపీపీ లింగమ్మ, పట్టణ అధ్యక్షుడు పూజారి వెంకటయ్య, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు భాగ్యబాయి, ఇందిరమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కె.రాంజీనాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకటయ్య, నిరంజన్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ

తప్పుడు వాగ్దానాలు ఎమ్మెల్యే మానుకోవాలి

బిజినేపల్లి: తప్పుడు వాగ్దానాలు, అసత్య ప్రచారాలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మానుకోవాలని బీజేపీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి కోరారు. శనివారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పనితీరుపై ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, సుధాకర్‌రెడ్డి, భూషయ్య, బాల్‌రెడ్డి, నారాయణ, వెంకటయ్య, లక్ష్మీనారాయణ, శివకుమార్, అనంతచారి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి

వెల్దండ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి అభ్యర్థిగా గిరిజనులను బరిలో ఉంచాలని గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అధికంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో కల్వకుర్తి నుంచి గిరిజన బిడ్డకు గెలిపించుకొని అసెంబ్లీకు పంపించాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, శివరామ్‌నాయక్, గోపాల్‌నాయక్, పత్యానాయక్, పంతునాయక్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం

అమ్రాబాద్: మండల కేంద్రంలో ఆజాది అమృత మహోత్సవాల్లో భాగంగా శనివారం పంచాయతీ, పారిశుద్ధ్య సిబ్బందిని బీజేపీ జిల్లా కార్యదర్శి గంగిశెట్టినాగరాజు, సన్మానించారు. అనంతరం కోదండ రామాలయం, అమరేశ్వరాలయం ఆవరణలో మొక్కలను నాటారు. బాలాజీ, గోలి రాజు ఉన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

కల్వకుర్తి టౌన్: క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, ఎంపీపీ మనోహర అన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఎంఈఓ బాసునాయక్ మాట్లాడుతూ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను డివిజన్, జిల్లా స్థాయి ఎంపిక చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ గోవర్ధన్, హెచ్‌ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

అమ్రాబాద్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంఈఓ బాలకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.

పాఠశాలల తనిఖీ

తాడూరు: మండలంలోని గుంతకోడూరు, మేడిపూర్, అల్లాపూర్ గ్రామాలలోని పాఠశాలలను ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

కందనూలు: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఫొటో, వీడియో గ్రాఫర్ల జిల్లా సంఘం యూనియన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఫొటో వెనుక ఒక జ్ఞాపకం అనుభూతి దాగుంటుందన్నారు. ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు వీరేందర్ గౌడ్, రమేష్, నిర్మల, గంధం ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఫొటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లేష్, శ్రీమిత్ర రాజు, జహంగీర్, శ్రీనివాస్, కాశీం, ఈశ్వర్, రాజు, సతీష్, సురేష్, మహమూద్, సుదర్శన్, మధు, శంకర్‌గౌడ్, చారీ పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో, వీడియో గ్రాఫర్లు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు రామకృష్ణ, తిరుపతి రెడ్డి, శివ, సతీష్‌రెడ్డి భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

కోడేరు: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఫొటోగ్రాఫర్లు కేక్ కట్ ఫొటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో వీరపాగ చెన్నకేశవులు, రాము, పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో రోగులకు మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. కెమెరా సృష్టికర్త లూయిస్ చిత్రపటానికి పూలాభిషేకం చేశారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటో, వీడియో గ్రాఫర్లను సన్మానించారు.

కొల్లాపూర్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో కట్టా శ్రీనివాసులు, హఫీజ్, షబ్బీర్, హసన్‌పీర్, భాస్కర్, మైనోద్దీన్, మూర్తి తదితరులున్నారు.

చెక్కు పంపిణీ

వెల్దండ: మండలంలోని బైరాపూర్ గ్రామానికి చెందిన గుడ్లనరం లింగయ్యకు ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.లక్ష మంజూరయ్యాయి. హైదరాబాలోని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో బాధితుడికి ఆయన ఎల్‌ఓసీ అందజేశారు. సర్పంచ్ దార్లకుమార్, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, భాస్కర్‌రావు తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై శిక్షణ

తెలకపల్లి: మండల కేంద్రలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై శిక్షణ, అవగాహన కల్పించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ రమేశ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ రమణ, ఎంఈఓ చంద్రుడు, హెచ్‌ఎం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

వెల్దండ: మండలంలోని సిలోనిబండతండాలో శనివారం గిరిజనుల మున్నాసాబ్‌కు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సదర్భంగా గిరిజనులు సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. సర్పంచ్ మంగ్లీటాక్యనాయక్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, నాయకులు రమేష్, సురేష్, హన్మంత్ ఉన్నారు.

సంప్రదాయాలను కాపాడుకుందాం



కల్వకుర్తిరూరల్: సంప్రదాయాలను కాపాడుకుందామని సరస్వతీ విద్యాపీఠం పాలమూరు విభాగ ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సరస్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనకు వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, డాక్టర్ దామోదర్‌రెడ్డిలతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. సామాజిక సేవతోనే జీవితం సంతృప్తి ఉంటుందని వారు పేర్కొన్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు, వనితా క్లబ్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మీ, లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, అశోక్, శ్రీరాములు, శంకర్, మనోహర్, సురేష్, లింగం, ఆంజనేయులు, ధనలక్ష్మి, పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ నిధులపై వినతి

అచ్చంపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు మారుతి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ప్రగతి కళాశాల విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకుడు సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

లింగాల: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదుట రోడ్డు నియమ నిబంధనపై ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు శనివారం పోలీసులు అవగాహన కల్పించారు. ఆటోలు, జీపులలో సామార్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందని వివరించారు. పోలీసులకు సహకరించాలని కోరారు.

తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

పెద్దకొత్తపల్లి: తహసీల్దార్‌గా యూసూఫ్ అలీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేటకు బదిలీపై వెళ్లారు. యూసూఫ్ అలీ మహబూబ్‌నగర్ నుంచి పెద్దకొత్తపల్లికి బదిలీపై వచ్చారు.

లింగాల: మండల తహసీల్దార్‌గా ఎండీ జమీల్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ మునిరొద్దీన్ తెలకపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఎండీ జమీల్ మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట తహసీల్దార్‌గా పనిచేస్తూ మండలానికి బదిలీపై వచ్చారు. అదే విధంగా డిప్యూటీ తహసీల్దార్ ముబినాబేగం నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ కాగా పెద్దకొత్తపల్లిలో డీటీగా విధులు నిర్వహించిన పట్టాబీ మండలానికి వచ్చారు.

బల్మూర్: మండల నూతన తహసీల్దార్‌గా ఎండీ సలీమోద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన కిష్యానాయక్ హన్వాడకు బదిలీపై వెళ్లగా సీసీఎల్‌ఏలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న సలీమోద్దిన్ పదోన్నతిపై బల్మూర్ తహసీల్దార్‌గా వచ్చారు.

తెలకపల్లి: మండల తహసీల్దార్‌గా మునీరుద్దిన్ విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య మహబూబ్‌నగర్‌కు బదిలీ అయ్యారు. మునిరొద్దీన్ లింగాల తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై మండల కేంద్రానికి వచ్చారు.

లైన్‌మన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలం గుమ్మకొండ గ్రామానికి చెందిన లైన్‌మన్ చందునాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకుడు కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బాజీపూర్ తువ్వబండ తండాకు చెందిన చందునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం

కొల్లాపూర్: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 27 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 12 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. పట్టణంలోని 5వ వార్డులో రూ.98 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మతిన్, నాయకులు నరేందర్‌రెడ్డి, గాలియాదవ్, జాఫర్, రుక్మద్దీన్, రాంచందర్‌యాదవ్, రాజేష్ తదితరులున్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని జొన్నలబొగుడ గ్రామానికి చెందిన గుంత సాయితేజకు రూ. 1.25 లక్షల చెక్కును హెదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి అందజేశారు.



లబ్ధిదారులతో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

చారకొండ: మండలంలోని తుర్కలపల్లి, చారకొండ గ్రామాలకు మంజూరు అయిన మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన చెక్కులను శనివారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు లబ్ధిదారులకు అందజేశారు. కోఆప్షన్ సభ్యులు షేక్ సలీం, రవీందర్, నాయకులు పర్వతాలు తదితరులు ఉన్నారు.

మొక్కల రక్షణపై ప్రత్యేక దృష్టి



వెల్దండ: హరితహారంలో నాటిన మొక్కల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్‌డీఓ నర్సింగ్‌రావు కోరారు. శనివారం మండలంలోని మర్రిగుంతండా, రాచూర్, పెద్దాపూర్, తిమ్మినోనిపల్లి గ్రామాల్లో నాటిన హరితహారం మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 1.26 లక్షల మొక్కలు నాటామన్నారు. ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా వన్ డే వన్ క్రోర్ ప్లాంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్‌గౌడ్, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి



కోడేరు: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని తీగలపల్లి, బావాయిపల్లిలో రైతులు సాగు చేసిన పత్తి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఆయా పంటల తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీరాం, విస్తరణాధికారి మధుసూదన్‌రెడ్డి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

బీమా అందించాలని వినతి

వెల్దండ: చేపల వేటకు వెళ్లి మృతి చెందిన మత్స్యకారులకు బీమా అందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు నూకం వెంకటయ్యముదిరాజ్ శనివారం రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ పిట్టల రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్‌ను హైదరాబాద్ మత్స్యభవనంలో మర్యాద పూర్వకంగా కలశారు. జిల్లాలోని ఆయా గ్రామాలకు చెందిన మత్స్యకారులు ప్రమాదంలో మృతిచెందిన వారి వివరాలను తెలిపారు. కార్యక్రమంలో వాకిటి ఆంజనేయులు, బాషామోని సత్యనారాయణ, సాయి, తదితరులు ఉన్నారు.

ముత్యాలు సేవలు మరిచిపోలేం

వెల్దండ: స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి సర్పంచ్ దివంగత బిక్కుమాండ్ల ముత్యాలు సేవలు మరచిపోలేమని సర్పంచ్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముత్యాలు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పేదరిక నిర్మూలన విద్యతోనే సాధ్యమని భావించి విద్యా సంస్థలకు వ్యవసాయ పొలాన్ని దానంగా ఇచ్చిన మహనీయుడు ముత్యాలు అని కొనియాడారు. అంతకుముందు పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఉప సర్పంచ్ నిరంజన్, ఆంజనేయులు, రాజయ్య, రాము, నాయకులు విజేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాము, ప్రభాకర్, వెంకటేష్, యాదగిరి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్యాలు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, నాయకులు జోగయ్య, తిరుపతిరెడ్డి ఉన్నారు.

రెండో ఏఎన్‌ఎంల నిరసన



నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం సెకండ్ ఏఎన్‌ఎంలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ సెకండ్ ఏఎన్‌ఎంలతో 32 రకాల రికార్డులను రాయించుకుంటూ 24 గంటలు పనిచేయించుకుంటూ రెగ్యులరైజ్ చేయక పోవడం దారుణమన్నారు. నూతన నోటిఫికేషన్ జారీ చేయడం తగదన్నారు. అదేవిధంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సుగుణా, కృష్ణవేణి, పరిమిళ, రాజేశ్వరి, కళావతి, ఎస్‌ఎండీ ఫయాజ్, మారేడు శివశంకర్, పర్వీనా, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు పంపించాలి

తెలకపల్లి: ప్రతి రోజు క్రమం తప్పకుండా పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలకు పంపించాలని ఎంఈఓ చంద్రుడు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిని ఇంటి వద్ద పరిశీలించాలని సూచించారు. సమావేశంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ గుగ్గిల్ల ప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, ప్రభాకర్, గోవర్ధన్‌రావు, అరవింద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాడూరు: విద్యార్థులను తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని అల్లాపూర్ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి



తెలకపల్లి: జిల్లాలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్‌చేశారు. శనివారం మండల కేంద్రంలో రైతు సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతు సంఘం కార్యకర్తల శిక్షణా శిబిరంలో రెండో రోజు ఆయన హాజరై మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చిరకాల స్వప్నం కేఎల్‌ఐ అని దీంతో జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించాలని కోరారు. పేరుకు మాత్రమే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాని కల్వకుర్తి ప్రాంతానికి, అచ్చంపేట ప్రాంతాలకు నేటికి సాగునీరు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. కొల్లాపూర్ మండలంలోని రేవల్లి, బిజినేపల్లి మండలంలో ముంపునకు గురైన గ్రామాలకు సాయం అందించాలన్నారు. శోభన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు, గోపస్ లక్ష్మణ్, రమేష్, నాగరాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శివశంకర్, మాలిక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీజేపీదే అధికారం

తాడూరు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యురాలు కొండా మణెమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని మేడిపూర్ లో ఆమె పర్యటించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం ఇంటింటా బీజేపీ కార్యక్రమం చేపట్టామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు దుందుబీ వాగు నుంచి ఇసుకను పూర్తిస్థాయిలో తరలించారని ఆరోపించారు. కొండా నాగేశ్, అనంతరాములు ఉన్నారు.